## ఉత్తర ఫల్గుణీ నక్షత్ర జాతకుల గుణగణాలు

ఉత్తర ఫల్గుణీ నక్షత్రముకు అధిపతి సూర్యుడు, అధిదేవత ఆర్యముడు, మనుష్య గణం , రాశ్యాధిపతులు సూర్యుడు, బుధుడు, జంతువు గోవు. ఈ నక్షత్రంలో జన్మించిన వారు తండ్రి వలన ప్రయోజనం పొందుతారు. సహోదర వర్గం బలంగా ఉంటారు. నైతిక బాధ్యతలు అధికం. వివాహం సకాలంలో ఔతుంది, ఉద్యోగం లేక వ్యాపారం ఉంటాయి. అదృష్టానికి దగ్గరగా జీవితం సాగుతుంది. స్థాయికి మించిన వ్యాపార వ్యవహారాలు కలసి వస్తాయి. స్థిరాస్థులు, ధనం అధికంగా గుప్తంగా ఉంటాయి. తనకు అంతగా పరిచయం లేని రంగంలో ఉన్నత స్థితి సాధిస్తారు. పరోపకారం చాలా తక్కువ. చౌకగా ఆస్తులు కొనుగోలు చేస్తారు. సంపాదనలో బంధుత్వానికి పాపభీతికి చోటు ఉండదు. ధనం విషయం లో వీరు ఉదారులని భావిస్తారు కాని వీరు అనవసరంగా ఖర్చుపెట్టరు. ఖర్చు పెట్టిన దానికి వందరెట్లు ఫలితం ఉంటేనే ఖర్చు చేస్తారు. ఇతరులను అవమానించి ఆనందిస్తారు. సంతానం వలన చిక్కులు ఎదుర్కొంటారు. తేనెటీగ లాగా కూడబెడతారు. సంఘవ్యతిరేక, చట్ట వ్యతిరేక పనులకు భయపడరు. లోలోపల పిరికి వారుగా ఉంటారు. భార్య ఆధిపత్యం అధికం. మంచి ఆశయాలతో ముందుకు వచ్చినా వీరిని ప్రపంచం సరిగా అర్ధం చేసుకోదు. రాజకీయ రంగాలు, వ్యాపార రంగాలు కలసి వస్తాయి. జీవితం మీద ఉన్న భయం వీరిని అడ్డదారులలోకి వెళ్ళేలా చేస్తుంది. రాహు, గురు దశలు వీరికి యోగిస్తాయి.

| నక్షత్రములు | 1వ పాదం | 2వ పాదం | 3వ పాదం | 4వ పాదం |
|---|---|---|---|---|
| ఉత్తరఫల్గుణి | మగ-తండ్రికి | మంచిది | మంచిది | మగ-తండ్రికి |

[12] **ఉత్తర [ఉత్తరపల్గుని]** – మానియును,క్రుతగ్నుడును, విద్వాంసుడును అగును.విద్యయందు ఆసక్తి గలవాడును బుద్ధి బలము గలవాడును ,గణిత శాస్త్రము లేక ఇంజనీరింగ్,జ్యోతిష్య శాస్త్రము ఖగోళ శాస్త్రము తెలిసికోనును,కీర్తి గావురవములందు ఆపేక్ష మహిళలకు ఇష్టుడు కాగలడు.